

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 20, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 5565 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.915 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎన్ఎఫ్సికి 100, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.161 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జిల్లా కోర్టులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రబుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కోర్టులో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి కే. సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో కమిషనర్ పర్యటన



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త** : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 30వ డివిజన్ కొత్తూరు రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో అధికారులతో కలసి శనివారం పర్యటించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతంలో అవసరమైన రోడ్లు, డ్రైను కాలువలు, విద్యుత్ వీధిదీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న కొన్ని భవనాలకుఏ అసెస్మెంట్ డిమాండ్లను కమీషన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, ఇంజనీరింగ్ విభాగం రెవెన్యూ విభాగం అధికారులు వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓ.నందన్ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 15ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈనెల పర్యావరణ రంగంలో వాయపార అవకాశాలు-స్వయం ఉపాధికి కొత్తదారులు అన్న అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమాలలో భాగంగా స్థానిక హరనాథపురం కూడలి సమీపంలోని నగరపాలక సంస్థ పంప్హోస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వేస్ట్ టు కంపోస్ట్ తయారీ కేంద్రం వద్ద కమీషనర్ మొక్కలు నాటిన అనంతరం ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడూ తడిపొడి చెత్తను విడిగా సేకరించడం ద్వారా మాత్రమే వాటిని కంపోస్టు చేయగలమని, చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అందించేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ విషయాన్ని పాటించాలని సూచించారు. వేరు చేసిన తడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువులను తయారుచేసి ఇంటి పెరడు, లేదా గార్డెన్ ప్రాంతాలలో మొక్కలకు చక్కటి ఎరువుగా ఉపయోగించుకోవచ్చని, పొడిచెత్తను స్క్రాప్ మెండర్స్ కు మంచి ధరలో విక్రయించి రాబడి పెంచుకోవచ్చునని కమీషనర్ వివరించారు. వ్యర్థాల నుంచి రాబడి సంపాదించుకునే ఉన్నతమైన ఆలోచనలను ప్రజలందరికీ అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కమీషనర్ సూచించారు. అనంతరం వేస్టటు కంపోస్టు ప్రాంగణంలో జరుగుతున్న రీసైక్లింగ్ విధానాలను కమీషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా, ఆదిత్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వార్డు సచివాలయం కార్యదర్శులు మెప్మా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# డిపివోలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** : ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణంలో అవకాశాలు అనే అంశంపై జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనల మేరకు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సిబ్బందితోపాటు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నేటి అవసరం మాత్రమే కాకుండా, యువతకు కొత్త ఉపాధి, నైపుణ్య అవకాశాలను అందించే రంగంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. హరిత నైపుణ్యాలు, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక శక్తి, జల సంరక్షణ, చెట్ల పెంపకం వంటి రంగాల్లో ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని, ప్రకృతిని కాపాడుతూ జీవనోపాధి పొందే దిశగా ప్రతి ఒక్కరూ పర్యావరణ ఆధారిత అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సంరక్షణ సంబందించిన నైపుణ్యాలకు పెంపొందించడంలో గ్రీన్ ఫ్యూల్స్ వినియోగం గురించి ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ పెరుగుతోందని, ఈ సెక్టార్లో అవకాశాలు అంది పుచ్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సీఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, దర్గామిట్ట ఎస్సై బ్రహ్మయ్య, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అనీల్‌ను కలిసిన విసిఆర్



**కొడవలూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన వీరి చలపతిరావు మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను నెల్లూరు ఇస్కాన్ సిటీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆప్కాన్ మాజీ ఛైర్మెన్, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్‌బాబు పాల్గొన్నారు.

# తాతను మించిన మనవడు

## గిన్నిస్ రికార్డ్ సాధించిన చిచ్చర పిడుగు



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త** మంత్రి నారాయణ నాడు పీజీ స్టాటిస్టిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తే, ఆయన మనువడు గంటా జిష్ణు ఆర్యన్ 8 ఏళ్ల పసి ప్రాయంలోనే గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించాడు. గంటా రవితేజ, షరణి దంపతుల కుమారుడు గంటా జిష్ణు 8ఏళ్లకే రికార్డ్ ఫీట్ సాధించి ఔరా అనిపించాడు. గోల్డెన్ రేషియోగా పిలువవడే పై అనే సంఖ్యలో ఉన్న 216 దశాంశ స్థానాలను 60 సెకన్లలో చెప్పి గిన్నిస్ రికార్డుల్లో కెక్కాడు జిష్ణు. గోల్డెన్ రేషియో పైని సాధారణంగా గుర్తుంచుకోవడం కష్టం. నాలుగైదు దశాంస స్థానాలను సరిగ్గా గుర్తు చేసుకోవడానికి కష్టపడాలి. అలాంటిది అందులోని 216 దశాంశ స్థానాలను గుర్తుంచుకోవడం, అది కూడా కేవలం నిమిషం వ్యవధిలోనే చెప్పగలగడం దాదాపుగా అసాధ్యమనే చెప్పాలి. కానీ ఆ ఘనత సాధించి గిన్నిస్ బుక్ రికార్డులకెక్కాడు. గంటా జిష్ణు ఆర్యన్ హైదరాబాద్‌లో గిన్నిస్ బుక్ అధికారుల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జిష్ణు తన టాలెంట్ నిరూపించుకున్నాడు. మంత్రి నారాయణ కుటుంబ సభ్యులు జిష్ణుకి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ గ్రూపు డైరక్టర్ షరణి తన తనయుడు జిష్ణు ప్రతిభను చూపి ముగ్ధరాలయ్యారు.



# ఉదయగిరి రూపు రేఖలు మార్చేందుకే వచ్చా అభివృద్ధి చేసి చూపిస్తా

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

అభివృద్ధికి అడ్డువస్తేతొక్కుకుంటూ ముందుకు వెళతా
అధికారం చేపట్టిన తరువాత సుమారు 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశా
దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించా ప్రజలకు దగ్గరయ్యా
విద్య, ఆరోగ్యం వైపు ప్రత్యేక దృష్టి సాధించా..
పనిగట్టుకొని పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారు.. ప్రతిఘటిస్తా
25 సంవత్సరాలు ఇక్కడే ఉంటా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి చూపిస్తా
విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త – వైద్యం** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం రూపురేఖలు మార్చేందుకు వెల్లలు దాటి వచ్చానని, అభివృద్ధి చేసి చూపించి ఎంతోమంది జీవితాలను మారుస్తానని, అభివృద్ధికి అడ్డు వచ్చిన వారిని.. తొక్కుకుంటూ ముందుకు వెళ్తానని, ఇప్పటికే 300 కోట్ల రూపాయలతో ఉదయగిరిని అభివృద్ధి చేశానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.

❖ శనివారం నెల్లూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ**

తెలుగుదేశం అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో సుమారు 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే పూర్తి చేసినట్లు తెలిపారు. మరి కొన్ని కార్యక్రమాలు చేయవలసి ఉందన్నారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణానికి 150 కోట్లు వెచ్చించి రహదారి పనులు మరియు అనుసంధానం బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో అవసరమైన చోట్ల రోడ్లు, రహదారి అనుసంధానం రోడ్లు, బ్రిడ్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారిని ఏర్పాటు చేశామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 25 సంవత్సరానికి 510 పనులకు 29 కోట్ల 69 లక్షల రూపాయలతో 2025 26 సంవత్సరానికి 186 పనులకు 15 కోట్ల 94 లక్షల రూపాయలతో మొత్తం 45 కోట్ల తో ఎనిమిది మండలాలలోని 143 పంచాయతీలలో అంతర్గత సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.

❖ అంతేకాకుండా ఆరోగ్య రంగం వైపు ప్రత్యేక దృష్టి సాధించి ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 5. 50 కోట్లు నిధులు రాబట్టడం జరిగిందన్నారు. వింజమూరు సిహెచ్ సీ దయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పెద్దిరెడ్డిపల్లి, కొండాపురం పంచాయతీలకు విలేజ్ హెల్త్ క్లినిక్ ల కోసం 72 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మౌలిక వసతుల కోసం వింజమూరులో ఒక కోటి 75 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, నుడా నిధుల ద్వారా జరుగుతుందన్నారు. అదేవిధంగా వింజమూరు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్, ఏడు పంచాయతీలలో పంచాయతీ భవనాలు, నియోజకవర్గ వ్యాప్తంగా 21 సెల్ టవర్స్, మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకో బోతున్నాము అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి త్రీఫేస్ సప్లై 24 గంటలు అందించేదానికి విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నూతనంగా 1557 విద్యుత్ కనెక్షన్లకు గాను 248 ట్రాన్స్పార్మర్లను ఉచితంగా అమర్చడం జరిగిందన్నారు. దీనికి సుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. విద్యారంగం అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో 20 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం మూడు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గండిపాలెం పాఠశాలకు ఒక కోటి 75 లక్షలు, ఉదయగిరి డిగ్రీ కళాశాలకు ఐదు కోట్ల రూపాయలు, వసతి గృహాలకు 80 లక్షలు, సీతారాంపురం దుత్తలూరు కలిగిరి కొండాపురం మండలాలలో కస్తూర్బా విద్యాలయాల భవనాలకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని కలిగిరి మండలంలో 250 ఎకరాల విస్తీర్ణంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చింతల దేవి కామదేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 60 గ్రామాల్లో త్రాగునీటి కోసం ఐదు కోట్లు వ్యయంతో ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవి కాకుండా 67 కోట్ల రూపాయలతో సోమశిల ఉత్తర కాలువ పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని చెరువులకు ఏడు కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రిజర్వాయర్ చెరువుల కాలువల అభివృద్ధిని వేగవంతంగా చేసి రైతులకు సాగునీరు అందించామన్నారు. ఇవి కాకుండా ఆలయాల అభివృద్ధి కోసం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో 10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనల సిద్ధం చేసుకుని 8.5 కోట్ల రూపాయలను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. శ్రీ వెంగమాంబ తల్లి ఉదయగిరి కోట ఘటక సిద్ధేశ్వరాన్ని అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకునేందుకు శ్రమిస్తున్నానన్నారు.

❖ ప్రతినిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి అజెండాతో ముందుకు వెళ్తుంటే నాపై కొంతమంది కుట్ర పూని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, వారికి దీటుగా సమాధానం చెప్తానన్నారు. నాకు ఎలాంటి సంబంధం లేని వాటిని నాపై నెట్టి నన్ను ఆబాసు పాలు చేసి వారు రాజకీయం చేయాలని అనుకుంటున్నారని అలాంటి పప్పులు ఇక్కడ ఉడకవని, జలదంకి మండలం గట్టుపల్లి కి చెందిన ప్రసాద్ నాయుడు హత్య కేసు వెనుక ఎవరు ఉన్న ఉపేక్షి ంచేది లేదని, ఇప్పటికే ముద్దాయిలు జైలుకు వెళ్లారని, ఎమ్మెల్యే తెలిపారు. జామాయిల్, ఎర్ర చందనం, నరికిన వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని, ఆ విషయం పోలీసు వారిని అడిగితే చెప్తారు అన్నారు. భయం, పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం చేస్తున్నానని, నన్ను భయపెట్టాలని చూస్తే, వారిని పారిపోయే విధంగా చేస్తానని, నేను ఎక్కడికి వెళ్ళనని 25 సంవత్సరాలపాటు ఉదయగిరి అభివృద్ధిలో భాగమై, ఎంతోమంది జీవితాలను మారుస్తానని తెలిపారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ ద్వారానే చదువును పూర్తి చేశానని ఉద్యోగం సంపాదించుకున్నానని, పార్టీ విధేయుడుగా వచ్చి, పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి మంత్రి నారా లోకేష్ , మంత్రివర్గానికి సహచర ఎమ్మెల్యేలకు జిల్లా నాయకులకు, ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేకపాటి శాంత కుమారి శుభాకాంక్షలు తెలియజేశారు.

❖ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్పి ఛైర్మన్ పొన్నుబోయిన చెంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, ఎనిమిది మండలాల కన్వీనర్లు, మాజీ కన్వీనర్లు, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన సోమిరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త – వైద్యం** అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ బాబుతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు పనులకు సంబంధించి నిధుల మంజూరుకు విన్నవించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు సోమిరెడ్డి తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ-దివస్ సందర్భంగా చీపురుపట్టిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ -దివస్ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కోవూరుశాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చీపురపట్టి వీధులు చిమ్మారు.

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు**

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని, అలాగే ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే గ్రామం మొత్తం శుభ్రంగా ఉండేటట్లు చేయాలని ఆమె సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తలపెట్టిన స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రజలందరు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.జొన్నవాడ కామాక్షితాయి ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కడంటే అక్కడ వ్యర్థాలు వేయకుండాల ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ఆలయ అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రాంగణంలో పడి వున్న చిత్తు కాగితం తీసి డస్టుబిన్‌లో వేసినా అది మనం అమ్మవారికి చేసే నిజమైన సేవ అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు ఎంపిడిఓ రంతులయ్య,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, జొన్నవాడ దేవస్ధానం ఛైర్మన్ అశోక్‌రెడ్డి,జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణ,జొన్నవాడ పంచాయితీ సెక్రటరీ కావేరి, ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, రూరల్ అధ్యక్షులు జగదీష్, నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఉమయ్యస్వామి, పురిణి హరినాద్, మినగల్లు సర్పంచ్ బొర్రు పూజిత, రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కె.వి శేషయ్య, పెనాక అమర్‌నాద్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు రమణారెడ్డి, రేబాల నాయకులు శ్రీకాంత్, మండల బిజెపి అధ్యక్షులు మనోహార్‌రెడ్డి. కౌన్సిలర్ శ్రీదేవి, పలువురు టిడిపినాయకులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉపాధ్యాయుల అవిశ్రాంత పోరాటం

## మద్దతు తెలిపిన అన్ని వర్గాల ప్రజలు




**కలువాయి డిసెంబర్ 20 ప్రభాతవార్త** 70 పదుల వయస్సు లో వేదికలకి ఉద్యమబాటపట్టిన విశ్రాంత ఉపాధ్యాయుల అవిశ్రాంత పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపారు. సేవ్‌ది కలువాయి ఉద్యయం 12 వ రోజుకి చేరుకుంది. బస్టాండ్ సెంటర్ నందు నిర్వహించిన రిలే నిరాహారదీక్షలు విశ్రాంత ఉపాధ్యాయులు శనివారం పాల్గోనగా మండలంలోని అన్ని విద్యా ఉపాధ్యాయ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లానే ముద్దు గూడూరు డివిజన్ వద్దు ఆత్మకూరు డివిజన్‌లోనే కొనసాగుతామంటు దీక్ష ప్రాంగాణనానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఒకేటే నినాదం సుమారు నెల రోజులు కావస్తున్నప్పటికి ప్రభుత్వ పెద్దలు అధికార యంత్రగం కలువాయి మండల ప్రజల కష్టనష్టాలు గుర్తించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని నెల్లూరు జిల్లాలోనే యధా విధగా కలువాయి మండలాన్ని కొనసాగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**నల్ల బ్యాడ్జిలతో మౌన పోరాటం**

" కలువాయి సేవ్ " అనే నినాదానికి మద్దతుగా మండలంలోని అన్ని వర్గాల వారు మూతికి నల్ల బ్యాడ్జిలు ధరించి గ్రామంలో ర్యాలీ చేస్తు నిరసనలు తెలిపారు. నిరసన కారులకు మద్దతుగా శ్రీశివసాయి కళాశాల విద్యార్దులు,సిబ్బంది సంఘీబావం తెలిపారు.



# కావలి మండల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే





**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త** : కావలి రూరల్ మండలంలో సమస్య మీద పరిష్కారం నాది అనే నినాదంతో మోటారు బైక్‌పై తిరుగుతూ గ్రామాల్లో పలు రోడ్లను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పరిశీలించి అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటా కావలి వెంకయ్యగారిపాలెం నుంచి కావలి రూరల్ మండలం పెద్దరాయుడు పాలెం వరకు కీలకమైన షార్ట్‌కట్ రూట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సుమారు 6కిలోమీటర్ల పొడవున 8కోట్ల రుపాయల అంచనా వ్యయంతో తారురోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు, పార్టీ నాయకులతో కలసి రూట్‌ను పరిశీలించారు. పెద్దరాముడుపాలెం బీచ్‌రోడ్డులో పరిశీలించారు. కొత్త సత్రం అనేమడుగు రోడ్డును పరిశీలించి అక్కడి గ్రామస్థులతో మాట్లాడారు. కొత్త సత్రం ఆనేమడుగు 3కిలోమీటర్లు రోడ్డు వేస్తే ప్రయాణానికి చాలా సులభంగా ఉంటుందని ఎన్నో సంవత్సరాలు నుంచి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేని గ్రామస్థులు కోరారు. త్వరలో రోడ్డు ఏపిస్తారని గ్రామస్థులకు మాట ఆవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి తహసీల్దార్ శ్రావన్‌కుమార్, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్వి ఉప్పల వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఆర్టీసీ సరుకురావాణా డోర్‌డెలివరీ సౌకర్యం



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త విద్య :** జిల్లాలోని ప్రజలకు, వినియోగదారులకు మరింత విస్తృత సేవలు అందిచి దగ్గరయ్యే ందుకు తమ సంస్థ సరుకురవాణాలో డోర్‌డె లివరీ సౌకర్యాన్ని ప్రారంభించిందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్‌కే . షమీమ్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక ఆర్టీసీ 1,2 డిపోల కార్గో పాయింట్స్ వద్ద నిర్వహించిన డోర్‌డెలివరీ ప్రచార మాసోత్సవ కార్యక్రమంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతు కార్గో విభాగాన్ని ఆధునిక ఇబ్బందులు లేని లాజిస్టిక్స్ సర్వీసుగా మార్చటమే సంస్థ ధ్యేయమన్నారు. ఇతర కార్గోలతో పోల్చితే అత్యంత చవకగా , అత్యంత రక్షణతో వినియోగదారులకు సేవలు అందివటం జరుగుతుందన్నారు. అందరూ ఈ సేవలను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటిఎం(ఆపరేషన్స్) రవికాంత్, డిప్యూటీ సిటిఎం రమేష్,ఏటిఎం దివ్యకామాక్షి, 1డిఎం వెంకటేశ్వర్లు, 2 డిఎం కరీముస్నీసా, సిఐలు శ్రీధర్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకం స్వేవిత్‌వా ప్రోగ్రామ్‌పై అవగాహన



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకం స్వేవిత్‌వా ప్రోగ్రామ్‌పై అవగాహన కల్పించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమం ఎంపిడిఒ రంతులయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఒ అశోక్‌కుమార్, డిప్యూటి ఎంపిడిఒ (జిఎస్‌డబ్ల్యుఎస్ ) తదితరులు అవగాహన కల్పించారు. గ్రామీణప్రాంతాలలో నివాశాలైన ప్రతి ఇల్లు పరిశీలించాలని అన్నారు. పూర్తి వివరాలు తెలుసుకొని వారికి ఆస్తికి సంబందించిన పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమాన్ని పంచాయితీ సెక్రటరీలు, సర్వేయర్లు, విఆర్‌ఒలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో మ్యాథ్స్ ల్యాబ్





**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం లో భాగంగా శనివారం పాఠశాల మ్యాథ్స్ ల్యాబ్‌ను , విద్యార్దులు తయారు చేసిన గణిత నమూనాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను హైదరాబాద్ విశ్వం ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్ ట్రైనీ మురళీ కృష్ణా ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్దులను అభినందిస్తు వేదిక మ్యాథ్స్ గురించి విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్,ప్రిన్సిపల్ సురేఖ, గణిత ఉపాధ్యాయులు గిరిజ,మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు గణితానికి ల్యాబ్ కలిగి ఉన్న ఏకైక పాఠశాల శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌ని 1300 నమూనాలు కలిగిన ల్యాబ్, విద్యార్దులు కూడా కొన్ని గణిత నమోనాలను తయారు చేసుకొని ప్రదర్శనంగా ఉంచారు. లెక్కలు అంటే విద్యార్దులకు సహజంగానే భయం ఉంటుంది.అలాంటి భయాన్ని పోగొట్టడానికి లెక్కల నమూనాలతో ఆటల పాటలతో నేర్చుకునే విధంగా ఈ మ్యాథ్స్ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్దులు అందరు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

## వడ్డెర వృత్తిదారుల సంఘం బలోపేతానికి కృషి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ సమావేశం శనివారం కోటకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోటకొండ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో, టౌన్‌లలో నగరంలో జనవరి నెలలో సభ్యత్వాలు చేర్పించి కమిటీలు ఏర్పాటు చేయాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జనవరి నెల వడ్డెర వృత్తిదారుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినత పత్రం అందజేసి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ సలహాదారులు మద్దూరు రాంప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షులు బెల్లంకొండ వెంకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు అచ్చి తిరుపాలు, బత్తల నాగరాజు, జిల్లా నాయకులు గుంజి రమణయ్య, రాపూరు విజయభాస్కర్, ఉప్పు చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## 13 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు




**చేజర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త :** చేజర్లలలో శనివారం విజిలెన్స్ సివిల్ సప్లయిస్ అధికారులు దాడులు నిర్వహించారు. చేజర్ల కు చెందిన పలువురు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్దంగా బహిరంగ మార్కెట్‌లో విక్రయించడాన్ని గమనించారు. ఈమేరకు 13 సిలిండర్లు సీజ్ చేశారు. సీజ్ చేసిన సిలిండర్ల విలువ 37,500 రూపాయాలని అధికారులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించారు. సిజ్ చేసిన సిలిండర్లను తగు భద్రత నిమిత్తం చిత్తలూరు గ్యాస్ ఏజన్సీకి అప్పగించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ శ్రీహరిరావు, విజిలెన్స్ తహసిల్దారు కృష్ణ ప్రసాద్, విజిలెన్స్ ఏఇ వెంకటరెడ్డి, సివిల్ సప్లైస్ డి.టి ఐ రవి పోలీస్ కానిస్టేబుల్ బాబ్జి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగం నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా విభాగం నకు కార్యవర్గ సభ్యుల ఎంపిక స్థానిక ఎన్‌జిజిఒ హోమ్ నందు కె. స్వర్ణలత, రాష్ట్ర వైస్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ఏపిఎన్‌జిజిఒస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి పి. మాధవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఇ. కరుణమ్మ, మాజీ ఛైర్ పర్సన్ యు. చిన్నమ్మ పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ శాఖలలో పని చేయుచున్న 15 మంది మహిళా సభ్యులను ఎంపిక చేసారు. ఛైర్ పర్సన్: ఎల్. నవోదయ (పంచాయతీరాజ్ ఇంజినీరింగ్), కన్వీనర్: శ్రీమతి జి. లక్ష్మి (మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్), కోశాధికారి: వి. అంజనా దేవి (ఏ.పీ.జి.ఎల్.ఐ.), కో ఛైర్ పర్సన్: శ్రీమతి టి. శారద (ఐసిడిఎస్ డిపార్ట్మెంట్) వైస్ ఛైర్ పర్సన్ 1: ఎమ్. సుశీలమ్మ (మెడికల్ హెల్త్), వైస్ ఛైర్ పర్సన్ 2: బి. నాగభూషణమ్మ (మెడికల్ హెల్త్), వైస్ ఛైర్ పర్సన్ 3: ఎస్. జీవ కుమారి (మెడికల్ హెల్త్), వైస్ ఛైర్ పర్సన్ 4: సి.హెచ్. హైమావతి (మెడికల్ హెల్త్), వైస్ ఛైర్ పర్సన్5: సి. హెచ్. ఆదినారాయణమ్మ (ఐసిడిఎస్), కో కన్వీనర్: డి. మహాలక్ష్మి (ఆర్టీసీ), జాయింట్ కన్వీనర్1: శ్రీమతి టి సుజాత (మెడికల్ హెల్త్), జాయింట్ కన్వీనర్ 2: ఆర్. లక్ష్మి (ఆర్‌బి), జాయింట్ కన్వీనర్3: ఎస్.కె. రీమా (పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్),. జాయింట్ కన్వీనర్4: పి. సమత (ఆర్డబ్ల్యుఎస్), జాయింట్ కన్వీనర్5: సి.హెచ్. నాగేంద్రమ్మ (అగ్రికల్చర్) నూతనంగా ఎంపికైన జిల్లా మహిళా విభాగం సభ్యులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్. ఆంజనేయ వర్మ , జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, నగర శాఖ అధ్యక్షులు సి. హెచ్ రామకృష్ణారెడ్డి, సిటీ కార్యదర్శి ఏ.వి. కృష్ణ కుమార్, వెంకటాచలం కార్యదర్శి కె. సురేష్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిఎఫ్‌ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి



**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిఎఫ్‌ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పాఠశాలలో నిర్వహించాలని నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిని వై.శాంతకుమారి తెలిపారు. కావలి రూరల్ మండలం, ఒట్టూరు క్లస్టర్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న సమావేశాన్ని వై. శాంతకుమారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 5వ తరగతి పూర్తి అయ్యేనాటికి బాలబాలికలకు రావాల్సిన కనీస సామర్థ్యాల సాధనకు జిఎఫ్‌ఎల్ఎస్ ప్రోగ్రామ్ సపోర్ట్ అవుతుందని తెలిపారు. విద్యార్థుల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు ముస్తాబు కార్యక్రమం అమలులో ఉందని విధిగా ఆ కార్యక్రమంను పాఠశాలలో విజయవంతం చేయాలన్నారు. బాల బాలికల స్వీయ ఆరోగ్యానికి ముస్తాబు దోహదపడుతుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలువల పునరుద్ధరీకరణపై చర్యలు



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓనందన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం సమీక్ష నిర్వహించారు. అన్ని డివిజన్‌లోని పారుదల పంటకాలువలు పునరుద్ధరీకరణ పనుల అంశంపై తీసుకోవాల్సిన చర్యలపై వారితో విశ్లేషించారు. ముఖ్యంగా వర్షాకాలం సమయంలో వరదనీరు కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేందుకు అనువుగా తీసుకోవాల్సిన చర్యలలో భాగంగ పంట కాలువల పునరుద్దరీకరణ చేపట్టాల్సిన అవశ్యకత గురించి కమీషనర్ వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, డిసీపీ రఘునాధరావు, ఏసీపీ వేణు, వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ అడ్మిన్, రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రధానో పాధ్యాయులు సోఫియా కిరణ్మయి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారుల సూచనలతో పాఠశాలలోని అన్ని తరగతుల్లో ముస్తాబు కార్యక్రమంలో భాగంగా అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, పౌడర్ ఏర్పాటు చేసేలా శనివారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలన్నారు. మనం పరిశుభ్రంగా ఉంటే పరిసరాలు కూడా పరిశుభ్రంగా తయారవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇస్తున్న ఇటువంటి మంచి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## గొల్లపాలెం ఆశ్రమ పాఠశాలకు కిషోర్‌దంపతుల వితరణ



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** అల్లూరు మండలం గొల్లపాలెంలోని ఆశ్రమ పాఠశాలకు పాఠశాలలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్-అనిత దంపతులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రశరత్‌కు రూ. 50 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంతోమంది అనాథలను చేరదీసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న ఈ ఆశ్రమ నిర్వహణకు కిషోర్ దంపతులు పెద్ద మనస్సు చేసుకుని 50 వేలు అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రామచంద్రశరత్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఈ పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్, డైరెక్టర్ అనితలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రమశిక్షణగా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఒక మంచి పాఠశాలగా పేరు తెచ్చుకున్నారన్నారు. . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఇన్‌చార్జి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సంగంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్



**సంగం డిసెంబర్ 20ప్రభాతవార్త:** మండ లకేంద్రమైన సంగంలో మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌కార్యక్రమాన్ని ఎంపిడిఒ షాలెట్ నేతృత్వంలో నిర్వహించారు. రహదారిపై మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శలకు సొంత ఆదాయం వనరుల పెంపుపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ షాలెట్ మాట్లాడుతు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అన్నారు. మండలంలో ఉన్న 2960 మంది 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పోలీయో చుక్కలు వేయించడండి అని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదృలు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు



**వింజమూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రమంతటా చైల్డ్ లేబర్ స్క్వాడ్ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వింజమూరు పట్టణంలోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కావలి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు పట్టణంలోని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీ చేశామని ఎక్కడా కూడా 14 సంవత్సరాల కంటే తక్కువ వయసున్నవారు పని చేయటం లేదని ఆయన తెలియజేశారు. అక్కడక్కడ అనుమానస్పదంగా పిల్లలు పని చేస్తుంటే వారి వయసు దృవీకరణ పత్రం తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. బాల కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించడం నేరమని అందుకు తగిన చట్టాలు కూడా ఉన్నాయన్నారు. కనుక ఎవరైనా బాల కార్మికుల చేత చాకిరీ చేయించుకుంటే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది రామారావు, నరహరి రాంబాబు, ఐసీపీఎస్ అధికారిణి సుమ, చైతన్య, వెల్ఫేర్ ఎన్జీవో శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రతి నెల మూడోశనివారం రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 18వ వార్డు నందు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని పచ్చజెండా ఊపి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి పారిశుద్ధ్య కార్మికులు, నాయకులు, ప్రజలచేత ప్రతిజ్ఞ చేయంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు ప్రతి ఒక్కరూ మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామె అదే విధగా మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. మనతోపాటు మన రాష్ట్రం కూడా స్వచ్ఛందంగా ఉటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకు మొక్కలు నాటడం కూడా మన బాధ్యత అన్నారు. మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు కండ్లగుంట మదుబాబునాయుడు, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, తిరువీధి ప్రసాద్, శానంహరి, ఏగూరి జగన్, వల్లేరు కిరణ్‌కుమార్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తన రాజకీయ జీవితానికి నాంధి పలికింది ముస్లిం సోదరులే



**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** తన రాజకీయ జీవితానికి నాంధి పలికింది ముస్లిం సోదరులేనిన వారు ఎంతో విశ్వస పాత్రులని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం అనేమడుగు గ్రామంల శ్రీశ్రీశ్రీనాగూరుమీరా స్వాముల గంధం మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగింది. ఈ గందమహోత్సవానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యేకు దర్గాకమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికి దుశ్శాలవలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలవడంలో ముస్లింల కృషి ఎనలేనిదని తెలిపారు. గతేడాది ఇదే దర్గాలో ఆశ్వీరాదం తీసుకోవడం జరిగిందని గుర్తు చేసుకుంటూముస్లిం సోదరులు తనను మీ ఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని ఎల్లప్పూడూ మీ గ్రామం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటానని స్పష్టం చేశారు. మన జీవితం నలుగురు మెచ్చే విధంగా ఉండాలని దేవునిఆశీస్సులు, ప్రజల ప్రేమతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగులకు వరం 'బ్రాకీథెరపీ'

**- నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ రేడియేషన్ ఆంకాలజీ నిపుణురాలు డాక్టర్ హరిప్రియ**



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త - వైద్యం :** క్యాన్సర్ చికిత్స రంగంలో ఇటీవల కాలంలో విప్లవాత్మక సాంకేతిక మార్పులు చోటు చేసుకున్నాయని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లోని ప్రముఖ రేడియేషన్ అంకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ హరిప్రియ తెలిపారు. ఒకప్పుడు క్యాన్సర్ అనగానే ప్రాణాంతక వ్యాధిగా భావించేవారని, అయితే నేడు సరైన సమయంలో నిర్ధారణ జరిగితే అత్యాధునిక చికిత్సా విధానాల ద్వారా పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతోందని ఆమె పేర్కొన్నారు. అటువంటి ఆధునిక చికిత్సల్లో బ్రాకీథెరపీ అత్యంత ప్రభావవంతమైన విధానమని వివరించారు. సాధారణంగా క్యాన్సర్ రేడియేషన్ చికిత్సలో శరీరం బయట నుంచి కణితిపైకి రేడియేషన్ పంపిస్తారు. ఈ పక్రియలో క్యాన్సర్ కణాలతో పాటు చుట్టు పక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణాజలం కూడా కొంత మేరకు దెబ్బతినే అవకాశం ఉంటుంది. అయితే బ్రాకీథెరపిలో రేడియోధార్మిక మూలకాలను చిన్న గుళికలు లేదా సూదుల రూపంలో నేరుగా కణితి లోపల లేదా దానికి అతి దగ్గరగా ఉంచటం ద్వారా చికిత్స అందిస్తారు. ఈ విధానంలో రేడియేషన్ మోతాదు కేవలం లక్ష్య కణితిపైనే కేంద్రీకృతమవుతుందని డాక్టర్ హరిప్రియ తెలిపారు. దీంతో క్యాన్సర్ కణాలు సమర్థవంతంగా నాశనం అవుతాయని, అదే సమయంలో మూత్రాశయం, ప్రేగులు వంటి సున్నితమైన అవయవాలకు ఎటువంటి నష్టం కలగకుండా కాపాడుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ చికిత్సలో బ్రాకీథెరపీ తప్పనిసరిగా అవసరమని ఆమె తెలిపారు. దీంతో పాటు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్లు, కొన్ని రకాల చర్మ క్యాన్సర్లలో కూడా ఈ చికిత్స అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని చెప్పారు. బ్రాకీథెరపీ ద్వారా చికిత్సా కాలం చాలా తక్కువగా ఉంటుందని డాక్టర్ హరిప్రియ వివరించారు. సాధారణ బాహ్య రేడియేషన్ చికిత్సకు 5 నుంచి 6 వారాల సమయం పట్టగా, బ్రాకీథెరపీ కేవలం కొన్ని గంటలు లేదా కొన్ని రోజుల్లోనే పూర్తవుతుందని తెలిపారు. అలాగే దుష్ప్రభావాలు తక్కువగా ఉండటంతో పాటు రోగి త్వరగా కోలుకుని సాధారణ జీవితానికి తిరిగి చేరుకోగలడని పేర్కొన్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక హెచ్‌డీఆర్(హై డోస్ రేట్) బ్రాకీథెరపీ సాంకేతికత అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. ఇమేజ్ గైడెడ్ బ్రాకీథెరపీ ద్వారా కణితి పరిమాణానికి తగినంత రేడియేషన్‌ను అత్యంత ఖచ్చితంగా అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన మెడికల్‌ఫిజిసిస్టులు, సాంకేతికత నిపుణుల పర్యవేక్షణలో రోగి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. క్యాన్సర్ పట్ల అనవసర భయాలను దూరం చేసి అవగాహన పెంచకోవాలని డాక్టర్ హరిప్రియ సూచించారు. ఆధునిక వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్న మెడికవర్ హాస్పిటల్స్ వంటి సంస్థల్లో సమయానికి చికిత్స పొందితే క్యాన్సర్‌ను జయించడం పూర్తిగా సాధ్యమేనని ఆమె తెలిపారు.

## జగన్ ఫ్యాక్షనిస్టు కాబట్టే.. పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నాడు

**- నుడా ఛైర్మన్ కోటంరెడ్డి ఆగ్రహం - పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు**

**- పీపీపీ విధానంపై పులి వెందుల ఎమ్మెల్యేకి అవగాహన లేదు**

**- ఫ్యాక్షనిస్టు లాగా అందరిని బెదిరిస్తున్నారు.. ఇలాంటి రాజకీయాలు ఎక్కువ రోజులు సాగవు**



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త -వైద్యం :** 11 సీట్లు వచ్చినా కూడా జగన్‌మోహన్‌రెడ్డిలో ఇంకా మార్పు రాలేదని, ఫ్యాక్షనిస్టులాగా మాట్లాడుతన్నారని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా కూడా జగన్ పనికిరాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని, ఈ జన్మకి అది సాధ్యం కాదన్నారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి మెడికల్ కాలేజీలను కడుతున్నారని జగన్ విద్యార్థులను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ మొండి గోడలు తప్ప భవనాలు లేవన్నారు. పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని రోగులకు డాక్టర్లకు అన్ని వసతులు సమకూరుతాయని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల పేరిట కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తుంటే.. వాటి నిర్మాణానికి ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలను జగన్ బెదిరించడం అతని ఫ్యాక్షనిస్టు ఆలోచనలకు నిదర్శనం అన్నారు. ప్రైవేటు పబ్లిక్ పార్ట్నర్షిప్తో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే జగన్‌కు వస్తున్న నొప్పెంటో అర్థం కావడం లేదన్నారు. కోటి సంతకాల సేకరణ అంటూ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద డ్రామా చేశాడని, అవి సంతకాలు కావని, గత ఎన్నికల్లోవైసీపీ ప్రచారం చేసిన కరపత్రాలనీ ఎద్దేవ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి మంది సంతకాలు చేస్తే.. రాష్ట్రంలో ఉండే మిగిలిన ఐదు కోట్ల మంది వ్యతిరేకిస్తున్నట్లు కాదా అంటూ ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ మెత్తటి చెప్పుతో కొట్టినా జగన్‌కు బుద్ధి రాలేదా విమర్శించారు. జగన్ పక్కా ఫ్యాక్షనిస్టు కాబట్టే అందరిని జైలుకు పంపుతానని బెదిరిస్తున్నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్స్‌ను తీర్చిదిద్దేందుకు పీపీపీ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీపీపీ విధానంపై జగన్‌మోహన్‌రెడ్డికి అవగాహన లేక మాట్లాడుతూ ఉన్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేయడమే కాకుండా, ప్రభుత్వంతో కలిసి మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేసేందుకు వస్తున్న వారిని జగన్ ఫ్యాక్షనిస్టుల బెదిరిస్తున్నారు అంటూ కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం పోర్టుని ఆదానీ వాళ్ళకి ఇచ్చి.. వాళ్ళ దగ్గర జగన్‌మోహన్‌రెడ్డి ముడుపులు తీసుకున్నారంటూ ఆరోపించారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి హయాంలో రెండుమెడికల్, ఆరు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయన్నారు. దాని మీద సుప్రీం కోర్టు చిన్న కామెంట్ చేసిందని, ఆయన తన పదవికి రాజీనామా చేశారని, ఇప్పటి రాజకీయాలు, నైతిక విలువలు అలా ఉండేవన్నారు. వైసీపీ హయాంలో వందల సార్లు న్యాయస్థానం జగన్‌కి మొటిక్కాయలు వేసిన, ఆయనకు సిగ్గు రాలేదన్నారు. జగన్‌కు సిగ్గుంటే కోర్ట్ వ్యాఖ్యలతో ఎప్పుడో రాజీనామా చేసి ఉండేవాడన్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి చెందుతున్న మెడికల్ కాలేజీలను అడ్డుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని కోటంరెడ్డి హెచ్చరించారు.

## కిమ్స్ హాస్పిటల్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు లోని కిమ్స్ హాస్పిటల్ నందు ప్రి క్రిస్మస్ వేడుకలను శనివారం ఘన ంగా నిర్వహించారు. ప్రతి నిత్యం పని ఒత్తిడిలో ఉండే సూపర్ స్పె షాలిస్టు, స్పెషలిస్ట డాక్టర్లు నర్సి ంగ్ సిబ్బంది పారా మెడికల్ సిబ్బ ంది, టెక్నిషియన్స్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటగా ముఖ్య అతిధులుగా ప్రీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రీస్తు జననం గురించి ఉపన్యసించి శాంటాక్లాస్, సిబ్బందిచే కేక్ కట్ చేసిన తర్వాత అందరూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. డాక్టర్లు, సిబ్బందిచే పలు రకాల స్కిట్స్, గేమ్స్ ఆడించి అందరిని ఆనందపరిచారు. ఎప్పుడు 24/7 వైద్య సేవలందిస్తూ అత్యవసర పరిస్థితులలో కూడా నిరంతరం సేవలందిస్తున్న సిబ్బందికి కొంచెం ఊరటగా, అప్పుడప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కొంచెం పని ఒత్తిడి తగ్గించుకోవచ్చని అన్ని విభాగాల సిబ్బంది శాంతి సహనం అలవర్చుకుని తమ తమ విధులను నిర్వర్తిస్తూ పేషెంట్లకు అత్యుతత్మ సేవలను అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన మొత్తం హాస్పిటల్ సిబ్బందికి ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వైద్య బృందం అందరికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ కుమార్, చీఫ్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ అభినందనలు తెలియజేస్తూ కిమ్స్ హాస్పిటల్ తరుపున యావ న్మంది సిబ్బందికి, వైద్యులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధి హామీ చట్టాన్ని ప్రతిష్టంగా కొనసాగించాలి



**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి తెలిపారు. వ్యవ సాయ కార్మిక సంఘం కెవిపిఎస్. సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కావలి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహం వద్ద ఎంఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త బిల్లు తీసుకువచ్చిన కేంద్ర ఎన్‌డిఏ ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ కొత్త బిల్లు కాఫీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి.మాల్యాద్రి మాట్లాడారు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టంగా కొనసాగించాలని గాంధీ పేరును తొలగించకూడదని వీబిజి రామ్‌జి పేరు మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. గాంధీని గాడ్సే హత్యచేస్తే మరొక సారి ఈ బిల్లు ద్వారా గాంధీని నరేంద్రమోడీ, అమిత్‌షా బిజెపి, ఆర్ఎస్ఎస్ హత్య చేసిందని దీనిని ఉపాధి కూలీలు ప్రజాతంత్రవాదులు తీవ్రంగా ఖండించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మండల అధ్యక్షులు పి.సీతా రామయ్య కార్యదర్శి రాధాక్రిష్ణయ్య, కెవిపిఎస్ కె.జాన్, సిఐటియూ ఎస్‌కె.అమీర్‌బాష, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరమహిళలలకి ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త విద్య :** నెల్లూరు రూరల్ జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉన్న ముగ్గురు వీరమహిళలల జీవనోపాధి కోసం జనసేన పార్టీ రూరల్ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి సొంత నిధుల నుండి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. శనివారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యాల యంలో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఆ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గనుకుల కిషోర్ పాల్గొని లబ్ధిదారులు కే.ప్రమీల, వై.కుమారి, ఎన్.హనీలను కుట్టుమిషన్లు అందించారు.ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు పార్టీ వీరమహిళలలకు నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి సొంత నిధులనుండి మిషన్లను అందించటం సంతోషంగా ఉందన్నారు. పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ఆపదలోఉన్న వారిని ఆదుకోవటంలో తమ పార్టీ అధినేత , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ముందు వరుసలో ఉంటారని, ఆయన స్ఫూర్తితో తాము కూడా తమ నియోజకవర్గం పరిధిలో వీరమహిళలకు ఆర్ధక బరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రరమాలను మరిన్ని నిర్వహించి పార్టీని బలోపేతం చేయటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, జమీర్, గుర్రం కిషోర్‌బాబు, నందిని, సుధామాదవ్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి - ఎస్ఎఫ్ఐ



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ప్రియాంక ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని లావణ్య ఆత్మహత్య పై సమగ్ర విచారణ జరిపించాలని, జిల్లా కలెక్టర్ కార్యా లయంలో డీఆర్ఓ ఎన్. విజయ కుమార్‌కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రియాంక ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని లావణ్య ఆత్మహత్య వెనక పలు అనుమానాలు ఉన్నాయని అలాగే విద్యార్థిని ఆత్మహత్య వెనక పలు ఒత్తిళ్లు ఉన్నాయని అందువల్ల వెంటనే విద్యార్థిని ఆత్మహత్యకు న్యాయం జరిగే విధంగా సమగ్ర విచారణ జరిపించి, విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైనటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అలాగే నెల్లూరులో ఈ యొక్క విద్యా సంవత్సరంలో విద్యార్థుల యొక్క వరుస ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టే విధంగా ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు కార్పొరేషన్ కమిటీ కార్యదర్శి జి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగితే విజయం మీదే



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక పునాది లాంటిదని, దీనిని పటిష్టంగా నిర్మించుకుంటే రానున్న జీవితమంతా ఆనందంగా ఉంటుందని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా మోటివేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి వేకువజామునే లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సమయంలో ప్రశాంతంగా ఉంటుందని, చదివినవి బాగా అవగతమవుతాయన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న 170 మంది విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి చదువు చెప్పిన గురువులకు గురుదక్షిణగా ఇవ్వాలన్నారు. రానున్న తరం మీదేనని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే నూరుశాతం ఫలితాలు సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి లేవగానే పది నిమిషాల పాటు ధ్యానం, పది నిమిషాల పాటు వ్యాయామం చేసి అనంతరం చదుకోవాలన్నారు. ఈ వంద రోజుల పాటు వేరే ధ్యాస లేకుండా చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి పదవ తరగతి విద్యార్థులకు పలు టిప్స్‌ను అందించారు.

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు





**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ కిషోర్-అనిత దంపతు కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు రామచంద్రశరత మాట్లాడుతూ ఇటువంటి వేడుకలను ఇంత ఆకర్షణీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వేడుకల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి,విద్యార్థులు ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ కిషోర్-అనిత దంపతులను ప్రత్యేకంగా అభినం దిస్తున్నామన్నారు అనంతరం పాస్టర్ ప్రతాప్ క్రీస్తు సందేశాన్ని, క్రీస్తు పుట్టుకను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్, డైరెక్టర్ అనిత్,ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఇన్‌చార్జి విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## స్వమిత్ర పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** స్వమిత్ర ద్వారా ఇటు పంచాయతీ ఆదాయం పెరగడమే కాకుండా అటు గృహస్తులకు కూడా ఇది ఎంతో ఉపయోగకరమని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులకు స్వమిత్రపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు పాస్‌బుక్ ఎటువంటిదో స్వమిత్ర కూడా గృహస్తునికి అటువంటిదే అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా పారదర్శకంగా నిర్వహించేలా సచివాలయ ఉద్యోగులు తగు చొరవ తీసుకోవాలన్నారు. దీని ద్వారా సంబంధిత పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి.. ఎంతమేర పన్నుల రూపేనా పంచాయతీకి వస్తుందో పూర్తిస్థాయిలో అవగతమవుతుందన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ సుబ్రహ్మణ్యం డెమో ద్వారా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జీఎస్‌డబ్ల్యూ సురేష్, తదితరులు ఉన్నారు.

## కృత్యంతర బోధనపై దృష్టి సారించాలి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ప్రతి ఉపాధ్యాయుడు ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు కృత్యంతర బోధన అందిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్నారు. కోవూరులోని జెబీఆర్ పాఠశాలలో శనివారం కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన విద్యా సదుపాయాలు అన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. దీనితో పాటు విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అందజేస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వం అందించే పథకాలపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీహరి, అన్ని పాఠశాలల కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయులు ఉన్నారు.

## యాదవ ఉద్యోగుల వైఈఎస్ క్యాలెండర్‌క్ష్మ2026 ఆవిష్కరణ



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్తవిద్య :** శనివారం నగరంలోని స్థానిక మినీబైపాస్‌లోని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ(వైఈఎస్) కార్యాలయంలో ఆ సొసైటీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ పిట్టి మల్లికార్జు నయాదవ్, వైఈఎస్ గౌరవాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, ఈడిలు పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఎన్.రవీంద్ర మాట్లాడుతు గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు, యాదవ విద్యార్ధులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమన్వయం కోసం,వారి సహకారం కోసం గత 11 సంవత్సరాలుగా విశేషసేవలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో కూడా యాదవ విద్యార్ధు లకు సివిల్స్ కోచింగ్ వంటి అంశాలను అందించేందుకు పాటుపడతామని తెలిపారు. వైఈఎస్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు దామిన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతు అందరి సహకారంతో క్యాలెండర్ ను ఆవిష్కరిచుకోవటం సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, నాయకులు ఎన్.శ్రీనివాసులు, జెన్‌కో ఎస్ఈ ఎం. మెహనరావు, శ్రీనివాసులు, పెంచలయ్య, వై.జానకిరామ్, కోటేశ్వరరావు,గోపాలు,నరేష్,మురళీ,వెంగళరావు, మల్లికార్జున్, ప్రవీణ్,చలం, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి.. నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఇరిగేషన్ బిల్లులపై సిబిఐ విచారణ చేయించు

### - మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్..



**ముత్తుకూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** సోమిరెడ్డి.నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఇరిగేషన్ బిల్లులపై సిబిఐ విచారణ చేయించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాలు విసిరారు. శనివారం మండలంలోని నారికేళ్లపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ దేశీ నాయక్, కార్యాలయ మేనేజర్ గంగాధర్ రెడ్డిలు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. ఇరిగేషన్ పనులలో సోమిరెడ్డి సారథ్యంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందన్నారు.నెల్లూరు జిల్లా ఇరిగేషన్ పనులలో ఇరిగేషన్ మంత్రి రామానాయుడుకు,సోమిరెడ్డికిపర్సంటేజీలు ఇవ్వాలంటూ ఇరిగేషన్ అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. నెల్లూరు ఇరిగేషన్ కార్యాలయంపై ప్రతినిత్యం వస్తున్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని పలువురు రైతులు, కాంట్రాక్టర్లు కోరుకుంటున్నారన్నారు. దేశీ నాయక్ ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా కాక, సోమిరెడ్డికి దళారీగా వ్యవహరిస్తున్నారన్నారు. గంగాధర్ రెడ్డి అనే వ్యక్తి మేనేజర్‌గా వ్యవహరిస్తూ, తనపై వచ్చిన ఆరోపణలను విచారణ చేస్తున్న జాయింట్ డైరెక్టర్ స్థాయి మహిళా ఉద్యోగిని ప్రలోభాలకు గురిచేసి, విచారణలో వాస్తవాలు బయటపడకుండా కప్పిపుచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఇరిగేషన్ శాఖలో దేశీ నాయక్, గంగాధర్ రెడ్డిల బాగోతాన్ని బట్టబయలు చేసి, విచారణ చేపట్టి, కఠిన చర్యలు చేపడుతామన్నారు. దేశీ నాయక్, గంగాధర్ రెడ్డిలు సోమిరెడ్డి సేవలో తరిస్తూ, సూట్ కేసులు మోస్తూ, తమపై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ సాఫీగా జరగనివ్వకుండా, సోమిరెడ్డి ద్వారా అడ్డుకుంటున్నారన్నారు. నెల్లూరు జిల్లా ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న అవినీతిని జిల్లాలోని ప్రజాప్రతినిధులు అందరూ దృష్టి పెట్టి, అడ్డుకునే ప్రయత్నం చేయాలన్నారు. సోమిరెడ్డి తన ఇరిగేషన్ అవినీతి వ్యాపారంలో ఇరిగేషన్ శాఖ అధికారులను భాగస్వాములుగా చేసుకున్నాడని ఆరోపించారు. నక్కల కాలువ పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేస్తే, నేడు పనులు చేయకుండానే సోమిరెడ్డి దొంగ బిల్లులు చేసుకొని దోచుకుంటున్నారన్నారు. షట్టర్ కాంట్రాక్టర్లు తనకు డబ్బులు ఇవ్వలేదనే నెపంతో, షట్టర్ పనులలో అవినీతి జరిగిందంటూ సోమిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడన్నారు. సోమిరెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి గత ప్రభుత్వంలో చేసిన పనులకు, ఈ ప్రభుత్వంలో పర్సంటేజీలు దండుకుంటున్నాడు. ఇరిగేషన్ శాఖలో చేసిన పనులకు బిల్లులు రావాలంటే, సోమిరెడ్డితో బేరసారాలు చేసుకొని రమ్మని అధికారులే చెప్పడం దౌర్భాగ్యం. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఇరిగేషన్ పనులపై సిబిఐ విచారణ జరిపించాలన్నారు. సోమిరెడ్డి బ్లాక్ మెయిలింగ్ కోసం కాకుండా, రైతుల సంక్షేమం కోరితే, సోమిరెడ్డి ఆరోపిస్తున్న షట్టర్ పనులపైనైనా, విచారణ జరిపించాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై అవిచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన వారి నుండి తిరిగి వసూలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమిరెడ్డి జాబ్ మేళాల పేరిట, నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.అసమర్ధ ముఖ్యమంత్రి పాలనలో రైతులు అన్ని విధాలా ఇబ్బందులు పడుతూ బోరుమంటున్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. కూటమి నాయకులు అభివృద్ధి, సంక్షేమం అందించామని ప్రజలకు చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారు.సాక్షాత్తు చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి చేశామని అనుకోవడం తప్ప, ప్రజల్లో ఆ భావన లేదని చెప్పడం కూటమిపాలన అసమర్ధతను తెలియజేస్తుందన్నారు. చంద్రబాబు తన అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు జిల్లా కలెక్టర్ల పై నిందలు మోపుతున్నాడన్నారు.చంద్రబాబు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడంతో, అతితక్కువ కాలంలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాడన్నారు. సోమిరెడ్డి కాంట్రాక్టల కోసం థర్మల్ విద్యుత్ కేంద్రాల మీద తన అనుచరులతో దాడి చేయిస్తున్నాడన్నారు. పామాయిల్ అసోసియేషన్‌ను తన ఆదాయ వనరుగా చేసుకొని, సోమిరెడ్డి దౌర్జన్యాలు చేయడంతో, వ్యాపారస్తులు తమ ట్యాంకర్లను అమ్ముకుంటున్నారు. ఎప్పుడూ లేనివిధంగా బూడిద తరలించే బంకర్ల నుండి 300 రూపాయల చొప్పున సోమిరెడ్డి దారి దోపిడీ చేస్తున్నాడు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం కావడం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసహనానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో, నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటులో భూములు కోల్పోయిన దాదాపు 200 కుటుంబాలకు చెందిన వ్యక్తులకు జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాలు ఇచ్చారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీని మత్స్యకారులతో సహా, ముత్తుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల్లో 41వేలు నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ అందిస్తాననిని, అధికారంలోకి వచ్చిన సోమిరెడ్డి గాలి మాటలు మాట్లాడుతూ, కాలయాపన చేస్తున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, సోమిరెడ్డి ఫిషింగ్ జెట్టి పనులను అర్ధాంతరంగా ఆపించేశాడు.ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, అవసరమైన చోట సైడు కాలువల నిర్మాణం, థర్మల్ విద్యుత్ కేంద్రాలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, మత్స్యకారేతర ప్యాకేజీ, ప్రతి గ్రామంలో 25 వేల రూపాయలు చొప్పున ప్రతి కుటుంబానికి అందించడం, ఫిషింగ్ జెట్టి పనులను ప్రారంభించడం లాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నా పూర్తి అండదండలు అందిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల వైద్య పరీక్షలు చేయించుకున్న వైసిపి సీనియర్ నాయకులు కాటం రెడ్డి వసంతకుమార్ రెడ్డిని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, పి. హేమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు శివప్రసాద్, తూపిలి శ్రీధర్ రెడ్డి, దువ్వూరు తేజ రెడ్డి కరుణాకర్, సీతారామయ్య వెంకటరమణయ్య, పాముల శ్రీనివాసులు, సోషల్ మీడియా ప్రతినిధి రాగల శ్రీకాంత్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** త్వరలో విశాఖపటనంలో జరిగే సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నా యకుడు మోహన్‌రావు పిలుపునిచ్చారు. కోవూరు మండల పరిదిలోని ఇనమడుగు గ్రామంలో శనివారం మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు సమాజసేవలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పోషకాహారం అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రజారోగ్య సేవల కోసం ఆశా కార్యకర్తలు, అలాగే ఆస్పత్రుల్లో వివిధ స్థాయిలో రోగులకు సేవలు అందిస్తూ కార్మికులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేయకుండా కాపాడేందుకు సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రానున్న మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజాసంఘాలు తమ కు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీరాములు, జి. శేష య్య, బుజ్జయ్య, హరి, అఫ్రోజ్, సురేష్, పెద్దబ్బయ్య, యస్థాని, చాన్‌బాషా, మోహన్, తదితరులు ఉన్నారు.

## విసిఆర్‌కు గజమాలతో సన్మానం



**కొడవలూరు,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా డీసిఎంఎస్ మాజీ ఛైర్మెన్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావును ఇటీవల మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మండలంలోని నార్తురాజుపాలెంలో విసిఆర్ అతి ధిగృహంలో చలపతిరావును యల్లాయపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకోలు యుగంధర్‌రెడ్డి, రఘురెడ్డి, కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి, దేవిరెడ్డి సాయిరెడ్డి, జెడ్డా సాయి కుమార్, మాబాష, జానీ, జెడ్డా జనార్ధన్, రషీద్, ఆరిఫా, సెమిద్దిన్, మనోజ్, ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్, అనిల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ కేశవుల నగర్ ప్రభుత్వ పాఠశాలలో నేటి ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానికే కాకుండా స్థానిక ప్రజలందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాలుష్యరహితంగా, ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ ఇంచార్జ్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్క సాయి సునీల్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు తోట శోభారాణి, టిడిపి నాయకులు రఘురాం, సురేష్ రెడ్డి, దామోదర్, శివా, పుష్పరాజు, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మి మ్మ, జనసేన నాయకురాలు కోలా విజయలక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం.. సామాగ్రి పూర్తిగా ధ్వంసం



**వింజమూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే కోలు కోవడం ఎంతో కష్టంగా ఉంటుంది. అలాంటి సంఘటన నల్లగుండ్ల గ్రామంలో ఎస్టీకాలనీ నందు జరిగినది శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల నంబూరు అంజయ్యకు చెందిన పూరి గుడిసె దగ్ధం దాంతో ఇంటి అవసరాల నిమిత్తం దాచుకు న్న రూ.20000 నగదు, ఇంటి సామాగ్రి వస్తువులు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న నల్లగొండ గ్రామ సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల వారి బాధలను గమనించి రూ.10000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే టీడీపీ నాయకులు దగ్ధమైన ఇంటిని పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం చేయిస్తామని తెలిపారు.

## మెరుగైన సాంకేతికతతో స్వామిత్వ సర్వే



**వింజమూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వామిత్వ సర్వేపై వింజమూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్య దర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్‌లకు, శిక్షణా కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గురించి ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సాంకేతికతతో కూడిన మెరుగైన సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో శాశ్విత ఆస్తి హక్కులపై మ్యాపింగ్ చేయడం, గ్రామ కంఠ భూములపై ఉండే వ్యక్తులకు హక్కులను కల్పించేందుకు రిజిస్ట్రేషన్ చేయుటకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సృజన, డిప్యూటీ ఎంపీడీవో మేజర్ పంచాయతీ కార్యదర్శి కే.రామారావు, అధికారులు పాల్గొన్నారు.

## బాధిత పెంచలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నెల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు ఆర్డిటి కాలనీలో గంజాయికి వ్యతిరేకంగా హత్య కావించబడ్డ పెంచలయ్య కుటుంబానికి ఆదరువు గా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రకటించిన లక్ష రూపాయలు కుటుంబానికి అందజేసినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ తెలిపారు. బాధిత పెంచలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని, వారి పిల్లల అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తారని సంజయ్ తెలిపారు. సిపిఎం రూరల్ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు సమక్షంలో లక్ష రూపాయలు బాధిత కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి సుధీర్, 42 వార్డు ఇంచార్జ్ ఇర్ఫాన్, ధనుంజయ్, రవి కమ్యూనిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జడ్‌పీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3 వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జడ్ పీ కార్యాలయ సిబ్బంది. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా పరిసరాలను శుభ్రం చేసి క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీ ఛైర్పర్సన్ అనం అరుణమ్మతో పాటు జడ్ పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ మోహన్ రావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి




**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను గుర్తించి వాటిపై దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో శనివారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్‌కు చెందిన రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయ పంటగా పామాయిల్ పంటకు అనుకూలమైన వాతావరణం ప్రస్తుతం ఉందన్నారు. ఈ పంట ద్వారా రైతుల తలసరి ఆదాయం కూడా ఘననీయంగా పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు ఒక హెక్టార్‌కు 125 మొక్కలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్న రైతు పోతయ్య మాట్లాడుతూ తాను 15 సంవత్సరాలుగా పామాయిల్ సాగు చేస్తున్నానని, ఇది తనకెంతో లాభాలను ఆర్జించి పెడుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పామాయిల్ కంపెనీ మేనేజర్ రామ్ తేజ, తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగు పంటలపై క్షేత్రస్థాయి సందర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి, సంగం మండలాలకు చెందిన మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త :** చిన్నారులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకునేలా అంగన్‌వాడీ కేంద్రం ఆయాలు తగు చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా అన్నారు. కోవూరులోని దళితవాడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను మరింత పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులను కేంద్రాలకు పంపే తల్లులు ప్రతి రోజు వారు పరిశుభ్రంగా ఉండేలా దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పరిశుభ్రతపై గ్రామస్తులకు ప్రతిజ్ఞ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు ఉన్నారు.

## న్యాయవాది డాక్టర్ దరాకు ఘన సత్కారం



**కావలి,డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఇటీవల న్యాయవాది పట్టాపొంది న్యాయవాది అయిన శుభసందర్భంగా డాక్టర్ దరా శ్రీనివాసులుని కావలి వెంగళరావు నగర్‌లోని ఆయన నివాసంలో ప్రముఖ అంబేద్కరిస్టు, బెంగుళూరు ఎస్‌బిఐ విశ్రాంత బ్యాంక్ మేనేజర్ సిద్ధం నారాయణ దారాను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలత ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్‌స్టుగా సోషల్ వర్కర్‌గా, బిజెపి నాయకుడిగా, కళాకారుడిగా కళాకారుల నాయకుడిగా, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందిస్తూనే వయసుతో పనిలేకుండా చదువుని కూడా కొనసాగిస్తూ ఒక న్యాయవాది వృత్తిలోకి ప్రవేశించినందుకు ఎంత ఆనందంగా ఉందన్నారు. యువత, ఎస్‌సి, ఎస్‌టి పిల్లలు క్రమశిక్షణతో చదివి దారాని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. దార ఆల్‌ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, న్యాయవాదిగా తన సేవలను పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అందించాలని కోరారు.

# చదువుతోపాటు విద్యార్థులకు పరిశుభ్రత అవసరం

## ముస్తాబ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించండి : ఎమ్మెల్యే





**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** చదువుతోపాటు విద్యార్థులకు పరిశుభ్రత ఎంతో అవసరమో ఉపా ధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి హైస్కూ ల్‌ని సందర్శించారు. విద్యార్థులతో క్లాస్‌లో కూర్చొని ముచ్చ టించారు. ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతు విద్యార్థి దశ నుండే వ్యక్తి పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులు నేర్చుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన " ముస్తాబ్ కార్యక్రమం " చాలా అద్భుతమైనదని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా పాఠశాలలు, విద్యార్థులు చక్కగా రూపుదిద్దుకోవాలని అన్నారు. కోవూరు నియోజకర్గంలోని ప్రతి పాఠశాలలో ముస్తాబ్ కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే కార్యక్రమాన్ని విధిగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు.బోజనం తినేముందు బహి ర్భూమికి వెళ్ళే సమయంలో చేతులు శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈనే పధ్యంలో విద్యార్థులు తమ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ కావాలని కోరిగా వెంటనే స్పందించిన ఆమె క్రికె ట్,వాలిబాల్, షటిల్ కిట్లు అందజేస్తామని తెలిపగా విద్యార్థులు కేరింతలు కొట్టారు.ఎమ్మెల్యేకి ధ్యాంక్స్ చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ దిలీప్‌కుమార్, సర్పంచ్ ఒడా పెంచలయ్య, మహేంద్ర, ఎంపిపి మన్నె పల్లి శ్రీనివాసులు ఎంపిడిఒ రంతులయ్య,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణ,, రూరల్ అద్యక్షులు జగదీష్, నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి,కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి,, మినగల్లు సర్పంచ్ బొర్రు పూజిత, రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కె.వి శేషయ్య, పెనాక అమర్‌నాద్‌రెడ్డి, నీటి సంఘం అద్యక్షులు రమణారెడ్డి, నరసింహారెడ్డి, రేబాల నాయకులు శ్రీకాంత్, మండల బిజెపి అద్యక్షులు మనోహార్‌రెడ్డి. కౌన్సిలర్ శ్రీదేవి, పలువురు టిడిపినాయకులు,బిజెపి నాయకులు పాల్గోన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం - గాంధీ విగ్రహానికి నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభా తవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3 వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా కలెక్టర్ కార్యాల య ప్రాంగణంలోని గాంధి విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ విజయ కుమార్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి టీ. విజయ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేసి క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివాళీలు అర్పించారు.

## ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌ను అభినందించిన ముక్కాల




**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు కార్పోరేషన్ ఇన్‌చార్జ్ మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రూప్‌కుమార్ యాదవ్‌ను శనివారం మాజీ నుడా చైర్మన్,ఆర్య వైశ్య, తెలుగుదేశం పార్టీనాయకులు ముక్కాల ద్వారకానాధ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్బంగా ముక్కాల రూప్‌కుమార్‌కు పుష్పగుచ్చాలను అందించి , శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్పోరేషన్ పరిధిలో ఏ సమస్యలు వచ్చినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటే శ్రామీకుడు రూప్‌కు ఇన్‌చార్జ్ మేయర్ పదవి రావటం సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో ఆయన మిరన్ని ఉన్నత పదవులు అందిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా డాక్టర్ కిషోర్స్‌రత్నం పాఠశాలల క్రీడోత్సవాలు



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల క్రీడోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో డాక్టర్ కిషోర్స్‌రత్నం థింక్‌నెక్స్ట్ స్కూల్ స్పోర్ట్స్ మీట్,విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ కృష్ణకిషోర్,వాసంతి కిషోర్‌ల ఆదేశాలతో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసం వంటి వాటిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. తమ విద్యార్థులు అనేక పోటీల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఉత్తమంగా నిలవడమే ఇందుకు ప్రత్యక్ష్య నిదర్శనమని తెలిపారు. అనంతరం 100,200 మీటర్ల పరుగుపందెం, 400మీటర్ల రిలే, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, వింటి వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్‌ను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఓలు తుహీన, సునీల్, వాణి, ఖాశీం, మేనేజర్లు రాజేష్, అజయ్‌సింగ్, అశోక్, ప్రిన్సిపాల్ మణిమాల, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువుకై అక్షయ ఫౌండేషన్ ఆర్థికచేయూత



**నెల్లూరు,డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల చదువుల కోసం ఆర్థికచేయూతను అందిం చేదుకు అక్షయఫౌండేషన్ సభ్యులు ముం దుకు వచ్చారు. నగరంలోని స్థానిక జెండావీధికి చెందిన మునీర్ గత కొంత కా లంగా ఆయన భార్య ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఆయన ఇద్దరు పిల్లలు నగరం లోని స్థానిక పెద్దబజారులోని విద్యోదయ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో చదువుతుండగా ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితి ఎదురైంది. విషయం తెలుసుకున్న అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు అనుమకొండ నరేంద్రనాద్ విద్యార్థులు చదువుతున్న పాఠశాల కరస్పాండెంట్ వెంకటాద్రి, ప్రిన్సిపాల్ పద్మజలతో మాట్లాడి రూ.20000 వేల నగదును చెక్కురూపంలో అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనుమకొండ నరేంద్రనాథ్ మాట్లాడుతు మానవసేవే మాధవసేవ అనేనినాదంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత మందికి సేవచేస్తామన్నారు. మునీర్ బార్య ఆరోగ్యం కోలుకోవాలని, ఆయన పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందాలని కోరారు. మునీర్ మాట్లాడుతు ఆర్థిక సాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి చెవుల నరేంద్ర బాబు, కోశాధికారి వడ్లమూడి మునివెంకట సతీష్, సభ్యులు షేక్.అల్తాఫ్ ఆజామ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ లో పదోన్నతులు పత్రాలు అందజేత



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో జిల్లా పరిషత్, మండల పరి షత్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పంచా యతీ రాజ్ ఉద్యోగులు 17 మందికి జూనియర్ సహాయకులు , టైపిస్టులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి లభించింది పైపదోన్నతి ఉత్తర్వులు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈవో జే. మోహన్ రావు చేతుల మీదగా పదోన్నతి ఉత్తర్వులు అందజే సారు. పై పదోన్నతి ఉత్తర్వులు సహకరించిన జడ్పీ చైర్మన్‌కి, సీఈఓకి, డిప్యూటీ సీఈఓకి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య వి.దేవ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## జెడ్పీ చైర్ పర్సన్‌చే పిఆర్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మి నిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పంచా యతీరాజ్ ఉద్యోగు లకు సంబంధించి నూతన డైరీ,క్యాలెండర్‌ను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పీ సీఈవో ఎల్ శ్రీధర్‌రెడ్డి,జడ్పీ డిప్యూ టీ సీఈవో మోహన్‌రావు చేతుల మీదుగా ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ పం చాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య, వి.దేవప్రసన్నకుమార్, కార్యవర్గ సభ్యులు ఎస్ కే షాకీర్ అహ్మద్, వివి రామ్మోహన్, కే ప్రసాద్ బాబు, బి.వి రమేష్ బాబు, బి రమేష్, ఎం ఇమ్మానియేల్, జి విజిత, ఏ. భవ్య జ్యోతి, డివి నాగరాజు, వి. పవన్ కుమార్, జిరమణయ్య,ఈ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.





